# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శుక్రవారం 21 ఫిబ్రవరి2025

DIGITAL EDITION




## కేసీఆర్.. మర్యాద కాపాడుకోండి!

ప్రజా గొంతుక డెస్క్ పార్టీలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్‌కు సహకరిస్తే కమ్యూనిస్టులు త్యాగధనులంటారు.. లేదంటే తొత్తులా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా కమ్యూనిస్టులు మారారన్న కేసీఆర్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కమ్యూనిస్టులకు ఎప్పుడు తగ్గాలో.. ఎప్పుడు నెగ్గాలో తెలుసని కూనంనేని అన్నారు. కమ్యూనిస్టులు త్యాగధనులని, కమ్యూనిస్టులు లేకుంటే పేదవాడి గురించి పోరాడేవారు లేరన్నారు. మాజీ ముఖ్యమంత్రిగా, తెలంగాణ సాధించిన వ్యక్తిగా కేసీఆర్‌ను గౌరవస్తామని.. ఆ గౌరవాన్ని, మర్యాదను కాపాడుకోవాలని కూనంనేని సాంబశివరావు హితవు పలికారు.



## ఉచితంగా విద్యార్థినులకు స్కూటీలు


ప్రజా గొంతుక డెస్క్ విద్యార్థినుల కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కొత్త స్కీమ్‌ను తీసుకొస్తోంది. ప్రతిభ ఉన్న విద్యార్థినులకు ఉచితంగా స్కూటీని అందించే పథకాన్ని తీసుకురానున్నట్లు యూపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ తెలిపారు. 2022లో ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చే క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 2025– 26 సంవత్సరానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి సురేష్ ఖన్నా ఉచిత బడ్జెట్‌న ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్‌లో ఉచిత స్కూటీ పథకం గురించి ప్రతిపాదించారు. బడ్జెట్‌లో ఈ పథకం కోసం రూ. 400 కోట్లు కూడా కేటాయించినట్లు యూపీ సీఎం తెలిపారు. అయితే ఉచిత స్కూటీ ఇచ్చే ఈ ప్రభుత్వ పథకానికి మహారాణి లక్ష్మీబాయి అని పేరు పెట్టినట్లు యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు.



## స్వర్ణగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో అద్భుతం..

### స్వామివారి పాదాలను తాకిన సూర్యకిరణాలు

ప్రజా గొంతుక డెస్క్ స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అద్భుత ఘట్టం సంతరించుకుంది. ప్రత్యక్ష స్వరూపమైన సూర్యభగవానుని కిరణాలు ఉదయాన్నే స్వామివారి పాదాలపై పడడం ఎంతో విశిష్టతను కలగజేసిందిదీన్ని భగవత్ కృపగా తెలిపారు ఆలయ అర్చకులు.. ఇది రెండోసారి, గత సంవత్సరం ఇదే రోజున సూర్యకిరణాలు స్వామివారి పాదాలను తాకడాన్ని గమనించారు ఆలయ నిర్వాహకులు అదేవిధంగా ఈరోజు కూడా ఉదయం మంచు దుప్పట్లో ఉన్నా కూడా నేరుగా సూర్య భగవానుని కిరణాలు శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాలపై పడడం జరిగింది



## జగన్‌కు రక్షణ కల్పించండి..

ప్రజా గొంతుక డెస్క్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. గుంటూరు మిర్చి యార్డ్ పర్యటనలో అడుగడునా భద్రతా వైఫ్యలం స్పష్టంగా కనిపించిందని వైసీపీ నేతలు ఫైర్ అవుతున్నారు..అయితే, దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు వైయస్సార్సీపీ లోక్ సభ పక్ష నేత మిథున్ రెడ్డి.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కి కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.. జగన్ కు రక్షణ కల్పించడంలో ఏపీ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.. గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ పర్యటనకు వెళ్లిన జగన్‌కు పోలీసులు రక్షణ కల్పించలేదని దుయ్యబట్టారు.. జగన్ పర్యటనలు తీవ్రమైన భద్రత వైఫల్యం తలెత్తింది.. జెడ్ ప్లస్ సెక్యూరిటీ కేటగిరిలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వెంటనే కేంద్ర బలగాలతో రక్షణ కల్పించండి అని విజ్ఞప్తి చేశారు..



## భారతదేశానికి 20,000 మంది పైలట్లు అవసరం...

ప్రజా గొంతుక డెస్క్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్లలో భారతదేశం ఒకటని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అందుకే దేశంలో ఎయిర్ ట్రావెల్ డిమాండ్‌ను తీర్చడానికి రాబోయే సంవత్సరాల్లో భారతదేశానికి కనీసం 20,000 మంది పైలట్లు అవసరమని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.




## 8మంది ఐఏఎస్ అధికారులు బదిలీ

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఉన్నపళంగా ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం స్థానచలనం కలిగించింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారుల జాబితాలో కర్ణన్‌ని ఆరోగ్యశ్రీ సీఈవోగా బదిలీ చేసింది.ఆరోగ్యశ్రీ సీఈవోగా ఉన్న శివశంకర్‌ని జీఏడీకి అటాచ్ చేసింది ప్రభుత్వం. సురేంద్ర మోహన్‌ను కో ఆపరేటివ్ సొసైటీ రిజిస్టర్‌గా ట్రాన్స్‌ఫర్ చేసింది.8మంది ఐఏఎస్‌లు బదిలీ..తెలంగాణలో మరోసారి ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది ప్రభుత్వం. 8మంది అధికారులకు స్థానచలనం కలిగిస్తూ ప్రభుత్వం ప్రధానకార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారుల జాబితాలో కర్ణన్‌ని ఆరోగ్యశ్రీ సీఈవోగా బదిలీ చేసింది. ఆరోగ్యశ్రీ సీఈవోగా ఉన్న శివశంకర్‌ని జీఏడీకి అటాచ్ చేసింది ప్రభుత్వం. సురేంద్ర మోహన్‌ను కో ఆపరేటివ్ సొసైటీ రిజిస్టర్‌గా ట్రాన్స్‌ఫర్ చేసింది.




## ఆందోళన వద్దు. రైతులను ఆదుకుంటాం

ప్రజా గొంతుక డెస్క్ గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది అనూహ్యంగా మిర్చి ధరలు పడిపోయాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఏడాది విదేశాల్లో డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రైతులు చాలా నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు."మిర్చి ఎగుమతులు ఎందుకు తగ్గాయో ఆలోచించాల్సిన అవసరముంది. మిర్చి రైతులను ఆదుకోవాలి, వారికి మేలు చేయాల్సిన అవసరం ఉంది. రైతులను ఏ విధంగా ఆదుకోవాలో కేంద్రమంత్రి దృష్టికి తెచ్చాం.




## హిమాలయాలకు పోతావా..

ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎంగా అయ్యాక పవన్ కళ్యాణ్ మారిపోయారు. పూర్తిగా ఆధ్యాత్మిక వాదిగా మారిపోయారు. ఆ మధ్య 'సనాతన ధర్మం' అంటూ మాల వేసుకొని తిరుపతిలో సభ పెట్టారు.ప్రమాణ స్వీకార కార్యక్రమం వేదికపైకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ ఆశీనులైన ఎన్డీఏ కూటమి నేతలతో ముచ్చటిస్తూ అందరినీ పలకరించారు. ఈ క్రమంలో ఆయన పవన్ కళ్యాణ్ దగ్గర ఆగి, ఆయన ధారణలో ఉన్న కాషాయ వస్త్రాలను గమనించి సరదాగా వ్యాఖ్యలు చేశారు. మోదీ నవ్వుతూ "కొంపదీసి రాజకీయాలు వదిలేసి హిమాలయాలకు వెళ్లిపోతావా? ఏంటి?" అని వ్యాఖ్యానించారు. దీంతో పవన్ కూడా నవ్వుతూ స్పందించారు. అనంతరం మోదీ "అందుకు ఇంకా చాలా టైమ్ ఉంది.. నువ్వు చేయాల్సిన పని చెయ్యి" అంటూ పవన్‌ను మోడీ ప్రోత్సహించారట..



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బీఆర్ఎస్ కుమ్ముక్కు

ప్రజా గొంతుక డెస్క్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల్లారా జాగ్రత్త కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడానికి బీజేపీ బిఆర్ఎస్ ఒక్కటయ్యాయి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ – బిఆర్ఎస్ చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయి. పార్లమెంట్ ఎన్నికలో వలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బిఆర్ఎస్ పరోక్ష మద్దతు ఇస్తున్నది అని అన్నారు.ఎన్నికలు వచ్చిన ప్రతిసారి దేవుడు పేరు చెప్పి ఓట్లు దండుకోవడం బీజేపీ పార్టీకి పరిపాటిగా మారింది. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని బీజేపీ, బిఆర్ఎస్ అసత్యాలను ప్రచారం చేస్తున్నాయి. బీజేపీ – బిఆర్ఎస్ కుట్రను తిప్పికొట్టి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి అని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా. బిఆర్ఎస్ పదేళ్లలో 50 వేల ఉద్యోగాలు ఇస్తే..కాంగ్రెస్ ఏడాదిలోనే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చింది.



# సీనియర్ సిటిజన్లకు టికెట్లపై రైల్వే శాఖ రాయితీ?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



దేశవ్యాప్తంగా ప్రయాణించే రైళ్లలో సీనియర్ సిటిజన్లకు టికెట్లపై గతంలో రైల్వే శాఖ రాయితీ ఇచ్చేది.కానీ కరోనా నేపథ్యంలో అన్ని రాయితీలను ఎత్తేసిన రైల్వేశాఖ దీన్ని కూడా తొలగించింది. అయితే తాజాగా మరోసారి దీన్ని పునరుద్ధరిస్తున్నట్లు భారీ ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో సీనియర్ సిటిజన్లు రైల్వేశాఖ ఉత్తర్వుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియాలోనూ రైల్వేశాఖ సీనియర్ సిటిజన్లకు మళ్లీ రాయితీ ఇవ్వబోతున్నట్లు పోస్టులు కనిపిస్తున్నాయి.దీనిపై రైల్వేశాఖ ఇవాళ క్లారిటీ ఇచ్చింది.సీనియర్ సిటిజన్లకు రాయితీని రైల్వేశాఖ పునరుద్ధరించబోతోందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించింది.భారతీయ రైల్వే సీనియర్ సిటిజన్లకు రైలు ఛార్జీలపై 50% రాయితీని పునరుద్ధరిస్తున్నట్లు ఓ మెసేజ్ అన్ని సోషల్ మీడియాలో వైరల్ అవుతోందని, దీనికి సంబంధించి, ఎలాంటి రాయితీలకు సంబంధించి అటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదని రైల్వేశాఖ తెలిపింది.మార్చి 2020లో తాము సీనియర్ సిటిజన్లకు రాయితీ ఉపసంహరించుకున్నప్పటి నుండి ఇప్పటివరకూ రైల్వేశాఖ విధానాల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. ప్రయాణీకులు ఖచ్చితమైన సమాచారం కోసం భారతీయ రైల్వేలు,అధీకృత మీడియా ఛానెల్‌ల నుండి అధికారిక కమ్యూనికేషన్‌లపై మాత్రమే ఆధారపడాలని సూచిస్తోంది. సోషల్ మీడియాలో పోస్టులు చూసి రాయితీ పునరుద్ధరిస్తున్నట్లు నమ్మొద్దంటూ క్లారిటీ ఇచ్చేసింది.గతంలో కరోనా సందర్భంగా 2020లో రైల్వేశాఖ తమ రైళ్లలో అన్ని రాయితీలను తొలగించింది. అప్పట్లో కరోనా కారణంగా పలు రైళ్ల రాకపోకల్లో మార్పులు, బోగీల్లో మార్పులు,ఎక్స్ ప్రెస్, పాసింజర్ సర్వీసుల్లో మార్పులు జరిగాయి.

# చర్ల మండలంలో ఘనంగా సీతారామయ్య 37వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఎస్ రామయ్య భవనంలో కామ్రేడ్ బడే సీతారామయ్య 37వ వర్ధంతి కార్యక్రమం మచ్చ రామారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ చింతూరు వెంకటరావు మాట్లాడుతూ ఆయనతో కలిసి పని చేసే అదృష్టం నాకు కలిగిందని ఎంతో గొప్ప వ్యక్తి బడే సీతారామయ్య అని భద్రాచల ఉద్యమ నిర్మాతల్లో బిఎస్.రామయ్య ఒకరు అని అన్నారు. బిఎస్.రామయ్య సిపిఎం పార్టీ ఎదుగుదల కోసం ఎంతో కృషి చేశారని ఆనాడు సిపిఎం పార్టీ ఉధృతంగా ఉంది అంటే అలుపెరుగని కృషిచేసి.గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ ఎర్రజెండా ఔనిత్యాన్ని తెలియపరిచి పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరుపేదల ఆకలి కోసం అహర్నిశలు ప్రజలతోనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటూ చర్ల ప్రాంతంలో సిపిఎం పార్టీ బీజాన్ని నాటి ఒక మహోన్నతమైనవ్యక్తి మన బిఎస్ ని అన్నారు ప్రజలలో చైతన్యాన్ని రగిలించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది సిపిఎం పార్టీ ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండలకార్యదర్శి మచ్చ రామారావు సిపిఎం మండల కమిటీ సభ్యులు బందెల చంటి బి.నవీన్ పొడుపుగంటి సమ్మక్క పామర్ బాలాజీ దొడ్డిహరినాధ వర్మ తాటి నాగమణి ఊడుగుల షారోను వరదల వరలక్ష్మి పార్టీ సభ్యులు విసంపల్లి రమేష్. కాంతయ్య మల్లారం.తదితరులు పాల్గొన్నారు.

# సుమారు 50 లక్షల విలువగల గంజాయి పట్టివేత.ఆరుగురు నిందితులపై కేసు నమోదు.నలుగురు నిందితుల అరెస్ట్, పరారిలో ఇద్దరు.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం





రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో గురువారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీ కేసు వివరాలను వెల్లడించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లోని పెద్దపల్లి జోన్ లో గల గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సి పి రామగుండము శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీసీపీ పెద్దపల్లి చేతన ఆద్వర్యం లో ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్ పర్యవేక్షణ లో గుట్టు గా తరలిస్తున్న గంజాయి ముఠాను బుధవారం రోజున గోదావరిఖని టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11ఎ మైన్ క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా 2 కార్లలో తరలిస్తున్న 96.770 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని ,2 వాహనాలు సీజ్ చేసి, ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు.పట్టుబడిన నిందితుల వివరాలు:-1: ఉదయ్ వీర్( 32) దాడ్కి, సయ్యమ్, ఆగ్రా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం,2: రాజ్ లోధి సంజు( 35) ఎదల్పూర్, ధోల్పూర్, రేజస్థాన్ రాష్ట్రం.3: కేశవ్ ఖరా (25)సంవ బీజాపూర్, ఖుర్జీ, నందేపూర్, సెమల, కోరుపుత్, ఒడిస్సా రాష్ట్రం, (బొలెరో నియో కారు యజమాని)5: సోమంత ఖోరా (50) సెమలే, బీజాపూర్, రోరాపుట్, సిమ్లా, ఒడ్లిస్సా రాష్ట్రం. పరారిలో ఉన్న నిందితులు. 4. సూరజ్ (వెర్నాకారు యజమాని) 6: అర్జున్ భోరి, జగదల్పూర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, (సరఫరాదారు)స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు..96.770 కిలోల గంజాయి 2 కార్లు 6 సెల్ ఫోన్లు వివరాల్లోకి వెళ్తే..రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ లో గల గోదావరిఖని టూ టౌన్ పోలీసులు వాహనాలు తనిఖి చేస్తుండగా 11ఎ మైన్ మీదుగా మహారాష్ట్ర కు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు11ఎ మైన్ స్టేజీవద్ద వాహనాల తనిఖీ నిర్వహించగా, 96.770 కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకొని విచారించగా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉదయ్ వీర్ ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కేశవ్ ఖర, సోమనాథ్ ఖర, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజులోధి సంజు అను వారు ఒక ముఠాగా ఏర్పడి గంజాయిని తరలిస్తున్నారని తెలిపారు. చత్తీస్గడ్ రాష్ట్రంలోనీ జగదల్పూర్ నుండి మంథని మీదుగా మహరాష్ట్ర కు తరలిస్తున్న క్రమంలో పక్కాసమాచారం మేరకు పోలీస్ వారు 11ఎ మైన్ క్రాస్ వద్ద వాహనాల తనిఖీలో పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన 96.770 కిలోల గంజాయి విలువ రు. 48,38,000. ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగాసీపీ మాట్లాడుతూ, గంజాయి రహిత కమీషనరేట్ గా మార్చడానికి రామగుండం కమీషనరేట్ పోలీస్ విస్తృత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, అవగాహన కల్పించడం జరుగుతుందని, కమీషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ,గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి సేవించే వారిని వారికి గంజాయి అందించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా గంజాయిని పండించినా/ అమ్మినా అక్రమంగా రవాణా చేస్తున్నా తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. యువకులు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసై తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకోవడంతో పాటుగా తమ కుటుంబాలను మొత్తం ఇబ్బందులలోకి నేట్టేస్తున్నారని అంతేకాక గంజాయి మత్తులో మరియు డబ్బుల కోసం నేరాలు చేయడానికి సైతం వెనకాడరని తెలిపారు. ఇలా జరగకుండా ఉండాలంటే గంజాయి అనే మహమ్మారిని మనం అందరం కలిసి అంతం చేయాలని గంజాయి రహిత కమీషనరేట్ నిర్మాణం లో అందరు భాగస్వాములు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ ముఠా ను పట్టుకోవడం లో చాకచక్యం గావ్యవహరించి న స్పెషల్ బ్రాంచ్ రామగుండం, టాస్క్ ఫోర్స్ రామగుండం, గోదావరిఖని టూ టౌన్ పోలీసు సిబ్బందినీ పోలీస్ కమీషనర్ అబినందించారు.

# సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రం

సేవాలాల్ ఆలయం బంజారాలకు ఇచ్చే గౌరవం: బీపీ నాయక్..

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్





బోనకల్ స్థానిక మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మండల కేంద్రంలో స్థలాన్ని కేటాయించాలని మండల రెవెన్యూ అధికారి అనిశెట్టి పున్నం చందర్ కు వినతి పత్రాన్ని సమర్పించిన బంజారా సమాజ్ ఐక్యవేదిక నాయకులు బంజారా జేఏసీ నాయకులు పెద్దలు గుగులోత్ పంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మాజీ వార్డు సభ్యులు బాదావత్ హుస్సేన్ చేతుల మీదుగా వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ ముందుగా తీర్మాన వినతి ప్రతిని చదివి వినిపించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం. ఆయన బంజారా సమాజానికి చేసిన సేవలు మరియు మార్గదర్శకత్వం బంజారాల జీవనోద్ధరణలో కీలకపాత్ర పోషించాయని. ఆయనను గౌరవించేందుకు మరియు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిపేందుకు బోనకల్ మండల కేంద్రంలో ఆలయ నిర్మాణం బంజారా భవన్ నిర్మాణం చేపట్టాలని బంజారాల ఐక్య కమిటి తీర్మానం చేయడం జరిగిందనిఈ నిర్మాణం కోసం బోనకల్ మండల కేంద్రంలో తగిన స్థలాన్ని ప్రభుత్వ భూమి నుండి వెంటనే కేటాయించవలసిందిగా వినమ్ర విజ్ఞప్తి చేశారు.ఆలయ నిర్మాణం ద్వారా బంజారా సమాజం సాంస్కృతిక పరిరక్షణకు మరియు భవిష్యత్ తరాల ఐక్యతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ ఆలయం పుణ్య క్షేత్రంగా నిలవడమే కాకుండా ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు ఒక ఆధ్యాత్మిక కేంద్రమవుతుంది. ఇది బంజారా సమాజం మాత్రమే కాకుండా, మొత్తం సమాజానికి ఐక్యత శాంతి మరియు సమగ్రాభివృద్ధి యొక్క ప్రతీక అవుతుందని కావున, మా ఈ వినతిని అత్యవసరంగా పరిగణించి భూమి కేటాయింపుకు మీ అనుమతి ఇచ్చి, తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ని కోరారు.ఈ అంశం పైన గ్రామ పెద్దలు, పలు పార్టీ నాయకులు, మేధావి వర్గాలతో సమాలోచనలు చేసి భూ కేటాయింపులు త్వరగా జరిగేందుకు కృషి చేస్తామని, అందరితో సమిష్టిగా సమన్వయం చేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ సమితి అధ్యక్షుడు గుగులోత్ కిషోర్, ఉపాధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, బంజారా పెద్దలు బానోత్ శ్రీనివాసరావు భూక్యా సైదా, గుగులోత్ శ్రీను బాదావత్ గాంగు, గుగులోతు నరేష్, బాణోత్ శివలా హుసేన్, లావూరి వెంకటేశ్వర్లు, బానోతు మురళి, గుగులోతు స్వామి గుగులోత్ నగేష్ ధారావతు వెంకటేశ్వరరావు, జర్పులా శివకృష్ణ నూనవత్ శ్రీను తేజవత్ సక్రు తదిత ర నాయకులుసానుభూతిపరులు పాల్గొన్నారు.



# ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి ఫిబ్రవరి 20 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ జైనపల్లి.గ్రామానికి చెందిన జింక మనోజ్ కుమార్ తండ్రి భాస్కర్ కు 7.50.000 రూపాయల ఎల్ ఓ సి.చెక్కును చికిత్స నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు

# నెట్ బాల్ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్) లో సిల్వర్ మెడల్ సాధించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ క్రీడాకారులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం :ఫిబ్రవరి:20



ఉత్తరాఖండ్ లో ఈనెల 3 వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరిగిన నెట్ బాల్ 38వ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్) లో నాగార్జున సాగర్ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు అయినటువంటి జె సుప్లవి రాజ్,ఎస్కే రిజ్వాన తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్స్ సాధించారని నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ కిరణ్ కుమార్ తెలిపారు, నేషనల్ గేమ్స్ ఇండియన్ ఒలంపిక్స్ లో మెడల్స్ సాధించిన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ లలిత సిస్టర్ మతీన పాఠశాల పిఈటి కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు




# పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించండి:

రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు ఠాగూర్ దంసింగ్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

రామకృష్ణాపూర్ గురువారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు టాగోర్ధన్ సింగ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి బిజెపి సీనియర్ నాయకులు బంగారి వేణుగోపాల్ కళాధర్ రెడ్డి ముద్దసాని శ్రీనివాస్ వైద్య శ్రీనివాస్ కుమ్మరి రామ్ కిషోర్ ఎల్లేష్ పిట్టల రమేష్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో మరో తిమింగలం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం ఏసీబీ వలలో అశ్వాపురం వ్యవసాయ అధికారి సాయి సంతన్ కుమార్. అశ్వాపురం లో ఏసీబీ డి ఎస్ పి వై. రమేష్ మీడియా కు వివరాలు వెల్లడించారు.గత వారం క్రితం ఒక రైతు ఏసీబీ కి ఫోన్ చేసి పత్తి కొనుగోలు కు టి ఆర్ ఇవ్వడానికి వ్యవసాయ అధికారి 30 వేలు లంచం అడుగుతున్నారని పిర్యాదు చేసారన్నారు.ఆమేరకు వల పన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టు కున్నామన్నారు. పిర్యాదు దారుడు ఎవరని మీడియా అడిగితె పేరు వెల్లడించలేనన్నారు.ఎ ఓ ని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.ఎవరైనా లంచాలు అడిగితే టోల్ ఫ్రీ 1064 కు ఫోన్ చేయొచ్చాన్నారు.ఈ రైడింగ్ లో డిఎస్పీ తో పాటు ఇన్స్పెక్టర్ లు శేఖర్, సట్ల రాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటాపురం మండల కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో భద్రాచలంలో ఒక న్యాయ కళాశాలను మంజూరు చేయలనే డిమాండ్తో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా ఏజెన్సీ అడవి బిడ్డలు విద్యారంగంలో రాణించాలని ప్రత్యేక దృక్పథంతో సుమారు నాలుగు దశాబ్దాలుగా అడవి బిడ్డల పక్షాన అలుపెరుగని పోరాటాలు కొనసాగించిన ప్రత్యేక ఉద్యమ సంఘంగా ప్రభుత్వానికి ఆదిమ జాతులకు సేవలు అందించిన చరిత్ర ఉందని అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఏ గిరిధర్ ఐఏఎస్ జెఎస్పి పోరాటాలను గుర్తించి ఆదిమ జాతులను మరింత విద్యారంగంలో రాణించుటకు వెన్నుదన్నుగా నిలిచారని గుర్తు చేశారు.ఉద్యోగ రంగంలో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ఆనాటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీవో నెంబర్ 3 సృష్టికి ప్రత్యేక కృషి చేసిన ఘనత ఆనాటి కలెక్టర్ గిరిధర్ ఐఏఎస్ కి దక్కుతుందని వారి వల్లే భద్రాచలం జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీలో ఆరు శాతం నుండి 267 ద్వారా 100% అమలుకు నోచుకుందని గుర్తు చేశారు.అప్పటి ఐటీడీఏ పీవో ప్రవీణ్ ప్రకాష్ ఐఏఎస్ జిల్లా కలెక్టర్ గిరిధర్ ఐఏఎస్ వారి యొక్క ప్రత్యేక దృష్టి వల్ల భద్రాచలం కేంద్రంలోని టిటిసి బీఎడ్ కాలేజీలు మంజూరు అయ్యాయని ఆనాటి కళాశాల విద్యార్థిని విద్యార్థుల కోసం స్వయం పాలన హాస్టల్స్ కూడా 1996 నుండి 2017 వరకు కొనసాగాయని గుర్తు చేశారుఇదే తరహాలో ఆదిమ జాతుల కు మరింత సైతన్యం సంఘటితంగా రాణించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులను తీర్చిదిద్దేందుకు గోండ్వానా భూభాగంలో భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేయాలనే డిమాండ్ తోప్రభుత్వం ముందు పెడుతున్నము.

# రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా ఎన్ఎస్వీ క్యాంపు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ 20 ఫిబ్రవరి :



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ కోసం మెగా ఎన్ఎస్వీ (నాన్ స్కాల్పల్ వాసెక్టమీ) శాస్త్రచికిత్స శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశికాంత్ రెడ్డి, ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది.ఈ ప్రత్యేక శిబిరంలో డాక్టర్ యాఖుబ్ పాషా మోటిమోడ్ విధానంలో కోత-కుట్టులేని శస్త్రచికిత్సలు నిర్వహించారు. మొత్తం 41 మంది పురుషులకు ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స చేయడం జరిగింది. క్యాంప్ నిర్వహణను కోఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్ పర్యవేక్షించగా, శిబిరం విజయవంతంగా పూర్తి అయ్యింది.ఈ శిబిరం ద్వారా పురుషుల కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించేందుకు వైద్య బృందం ప్రత్యేకంగా శ్రద్ధ వహించారు .

# లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా దొరికాడు!

ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి పట్టుబడ్డ ఘటన భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు..



మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి శంతన్ కుమార్ రైతుకు పత్తి అమ్ముకునేందుకు కూపన్ ఇవ్వడానికి రూ.30 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించడంతో సాయి శాంతన్ కుమార్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ వై.రమేశ్ రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

# పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి ద్వారా వికలాంగులకు బియ్యం పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగేటువంటి బియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు బి.వంశీ తేజ నాయక్,సభ్యులు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పొడుతూరి ప్రేమ్ సాయి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వికలాంగులకు వృద్ధులకు మరియు పేదలకు ప్రతినెల దాతల సహకారంతో బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే ఈ సమస్య ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా ప్రతిరోజు మా ఇంట్లో చూస్తాను కనుక ఈ బాధ పడే వారికి చేయూతగా ఉండాలని నా వంతు సాయం నేను అందించాలని ఈ సమాజంలో అనేకమంది వికలాంగులు అనేక అవస్థలు పడుతున్నారని అలాగే వృద్ధులు పేదలకు కొన్నిచోట్ల కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు అలాగే దాతలు కూడా సహకరించి మా యొక్క సేవా సమితి చేసే సేవా కార్యక్రమాలకి తగినంత సహాయ సహకారాలు అందించి వారు కూడా పాల్గొని మా యొక్క సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు విజయవంతంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు కోటా ప్రభాకర్ రావు, మారం ఈశ్వర్ రెడ్డి, కుంజా అర్జున్, పెనుబల్లి దుర్గారావు, అలవాల రాజా పెరియర్ గారు, కొప్పుల తిరుపతి, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత.మారం వీరమణి ఇతర తదితరులు పాల్గొన్నారు.





# యూరియా కొరతతో రైతులకు తీవ్ర ఇబ్బందులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ 20 ఫిబ్రవరి:



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రైతులు యూరియా ఎరువుల కొరతతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలంలో మొక్కజొన్న, వరి చిరు పొట్ట దశలో ఉండటం వల్ల అత్యవసరంగా అవసరమైన యూరియా సరఫరాలో జాప్యం ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసవికాలం పంటలకు సరిపోయే యూరియా నిల్వ ఉంచడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారు ప్రభుత్వం అందించాల్సిన యూరియా సరఫరా కాకపోవడంతో, మోసపోయే పరిస్థితి నెలకొంది. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు యూరియా కొనాల్సిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారులు మరియు మార్క్ఫెడ్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువులు అందించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే, రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఆందోళనలు చేపడతామని బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

# టి యు జెఎసి.జిల్లా అధ్యక్షురాలుగా ఎలుగు కవిత నియామకం

హైదరాబాద్ ఫిబ్రవరి 20 బాగ్ లింగంపల్లి ప్రజా గొంతుక.డెస్క్

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసి కరీంనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఎలుగు కవిత ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి బుధవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సెక్రటరీ అండ్ జనరల్ ప్రపుల్ రాంరెడ్డి బత్తుల సోమన్న రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి రెడ్డి. చంద్రన్న ప్రసాద్ సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు తాను ఉద్యమకారుల హక్కుల కోసం జేఏసీ ఇచ్చిన కార్యక్రమాలను అమలు చేస్తానని అన్నారు



# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు సజావుగా జరగాలి

హైదరాబాద్ ప్రకృతి చికిత్సాలయం ఆవరణలో మాజీ సీఎం రోశయ్య విగ్రహం ఏర్పాటు బేగంపేటలోని ఒక దారికి రోశయ్య మార్గ్ గా నామకరణం వెంటనే చర్యల కై అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి సీఎంని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసిన ఆర్యవైశ్య ప్రముఖులు

ప్రజా గొంతుక హైదరాబాద్



ఆర్య వైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ప్రజాస్వామ్యయుతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎంఓ ఓ ఎస్ డి శేషాద్రిని ఆదేశించారు. ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు మిగతా సంఘాల ఎన్నికలకు ఆదర్శంగా ఉండాలి. అందుకు అధికారికంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్త చర్యలను చట్ట రీత్యా తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే తను కల్వకుర్తి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్య వైశ్యుల ముద్దు బిడ్డ రోశయ్య విగ్రహాన్ని హైదరాబాదులోని ఆయన ఇంటికి సమీపంలో గల ప్రకృతి చికిత్సఆలయంలో ఏర్పాటు మరియు ఆ దారికి రోశయ్య మార్గము గా నామకరణం చేయడానికి చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. అపర తెలంగాణ గాంధీగా పేరున్న మరో ఆర్యవైశ్య ముద్దు బిడ్డ, వెల్దండ గ్రామానికి చెందిన బికుమాండ్ల ముత్యాలు విగ్రహావిష్కరణ సందర్భంగా రోశయ్య తనను వెన్నుతట్టి ప్రోత్సహించిన విషయాన్ని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. సీఎం ను కలిసిన ఆర్యవైశ్య ప్రముఖుల్లో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా, ఉమ్మడి ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు గంజి రాజమౌళి గుప్తా, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నందారం ప్రశాంత్, మహాసభ విద్యా కమిటీ చైర్మన్, అధ్యక్ష అభ్యర్థి మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వంగూరు సురేష్, చకిలం రమణయ్య తదితరులు ఉన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో లయన్స్ క్లబ్ అఫ్ జీడిమెట్ల వారి సహకారం తో ఇటీవల నిర్వహించిన కంటి వైద్య శిబిరం లో అర్హులైన 60 మంది కి ఉచితంగా కంటి అద్దాలు బుధవారం గాంధీ నగర్ లో అందజేసారు.లయన్స్ క్లబ్ ప్రతినిధులు వెంకట రాజం గుప్తా స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మి నాథ్, శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ క కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అర్చక సంఘం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో రాష్ట్ర కార్యవర్గ%శీ% ఆధ్వర్యంలో నూతనం గా ఎన్నికలు జరిగిన విషయం అందరికి విదితమే. ఈ ఎన్నికలు ముగిసిన తర్వాత కొత్తగా ఏర్పడిన కార్యవర్గం ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయకమిషనర్ ఎం.వీరాస్వామిని భద్రాచలం పరిశీలకులు వెంకటేశ్వర రావుని మర్యాద పూర్వకముగా వారి కార్యాలయం లో కలసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న అర్చకుల సమస్యలను చర్చించుట ఐడి కార్డులను గురించి మాట్లాడుట జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నావజ్జుల ప్రసాద్ శర్మ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మరింగంటి భార్గవాచార్యులు,జిల్లా అధ్యక్షులు ఆరుట్ల రాజగోపాలచార్యులు,జిల్లా ప్రధాన కార్యదర్శి పురాణం సుమన్ కుమార్ శర్మ,జిల్లా కోశాధికారి కౌతా ప్రసాద్ శాస్త్రి,జిల్లా సహాయ కార్యదర్శి పొడకంటి సంతోష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి కల్యాణ మహొత్సవ వేడుకకు హాజరు కావాలని సీ.ఐ సతీష్ కుమార్ గారికి,ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ ఛైర్మెన్ కూచిపూడి వెంకటేశ్వరరావు ( బాబు ) గారు,

మణుగూరు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం (మణుగూరు శివాలయం ) ది:26-02-2025. తేదీన మహాశివరాత్రి పార్వదినాన శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి కల్యాణ మహొత్సవ కార్యక్రమానికి మణుగూరు పోలీస్ అధికారి సీ.ఐ సతీష్ కుమార్ గారిని, ఈ యొక్క కార్యక్రమానికి హాజరు కావాలని అహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ ఛైర్మెన్ కూచిపూడి వెంకటేశ్వరరావు ( బాబు ) గారు, మరియు పాతూరి వెంకన్న గారు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# టి యు జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా బోగే పద్మ నియామకం.

హైదరాబాద్ ఫిబ్రవరి 20 బాగ్ లింగంపల్లి ప్రజా గొంతుక.డెస్క్

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా బోగే పద్మను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి బుధవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సెక్రటరీ అండ్ జనరల్ ప్రపుల్ రాంరెడ్డి బత్తుల సోమన్న రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి రెడ్డి. చంద్రన్న ప్రసాద్ సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు తాను ఉద్యమకారుల హక్కుల కోసం జేఏసీ ఇచ్చిన కార్యక్రమాలను జేఏసీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు


# ఆర్థిక సహాయం కొరకు పేసెంట్ :-



మడకం, హర్షవర్ధన్ తండ్రి పేరు మడకం, వెంకటకృష్ణ మనుబోతులగుడెం గ్రామం, అశ్వాపురం మండలం. ఈ బాబుకి గత నెల రోజులుగా జ్వరము, బ్లడ్ ఇన్ఫెక్షన్, కామెర్లు ముదిరిపోయాయి, పరిస్థితి విషమించింది ఇప్పటి వరకు వారి వద్ద ఉన్నంతవరకు వారి స్తోమత తగ్గట్టు మూడు హాస్పిటల్లో తిప్పి ఎకరం పొలం అమ్మగా,లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ అవ్వడానికి మరియు మెరుగైన వైద్యం కోసం బయటకు తీసుకువెళ్లడానికి వారి దగ్గర ఆర్థిక స్తోమత లేక దాతల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రజంట్ పేషంటు భద్రాచలం రామకృష్ణ హాస్పిటల్ నందు ఉన్నారు.దాతలు మీకు తోచినంత సహాయం చేసి బాబు ఆరోగ్యం మెరుగయ్యే విధంగా సహకరించి బాబు ప్రాణాల కాపాడగలరని వేడుకుంటున్నాము. కాంటాక్ట్ :- బాబు తండ్రి 8096987973..

# నవదంపతులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చెర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారూ.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 19, కొండమల్లేపల్లి.



శ్రీ లట్టుపల్లి పురుషోత్తం రెడ్డి (%జవీ% గారి %ళూూ% ) గార్ల ప్రధమ పుత్రిక శ్రుతి రెడ్డి వివాహా మహొత్సవ వేడుకల్లో భాగంగా నేడు బి. ఎం. అర్. సార్థ కన్వేషన్ సాగర్ రోడ్ మన్నేగూడ హైదరాబాద్ లో జరిగిన వివాహా మహొత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారూ.రంగరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహా రెడ్డి గారు.

# అంతర్ ర్రాష్ట దొంగల ముఠాధార్ గ్యాంగ్ చెందిన ప్రధాన నిందితుడు అష్రఫ్ అరెస్ట్..

అరెస్టు చేసి వంద శాతం రికవరీ చేసిన నల్గొండ జిల్లా పోలీస్ నిందితుడు అష్రఫ్ వద్ద నుండి రూ. 25 లక్షలు, కారు స్వాధీనం ..ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..




అంతర్ ర్రాష్ట దొంగల ముఠాథార్ గ్యాంగ్ చెందిన ప్రధాన నిందితుడు, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మద్ అస్ర ఫ్ ఖాన్ అరెస్ట్ అయ్యారు. నల్ల గొండ జిల్లా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయివేట్ ట్రావెల్ బస్ నుంచి రూ. 25 లక్షలు దొంగ లించి పరారైన థార్ గ్యాంగ్ చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మ ద్ అస్రఫ్ ఖాన్ ను ప్రత్యేక బృందా లు ఏర్పాటు చేసి అరెస్టు చేశారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వివ రాలు వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెల 9వ తేదీన చెన్నై నుం చి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన బోయిన వెంక టేశ్వర్లు హైదరాబాద్ లోని మౌరీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డి కు సంబంధించి వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన 25 లక్షల రూపాయలను హైదరాబాద్ తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బస్ నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోనీ పూజిత హొటల్ వద్ద ఉద యం 9 గంటలకి టిఫిన్ కోసం ఆప గా కిందికి దిగి మూత్ర విసర్జన చేసి వచ్చేవరకు తన బ్యాగులో ఉన్న 25 లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచారని గమనించి స్థానిక నార్కట్ పల్లి పో లీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నార్కట్ పల్లి సిఐ ఆధ్వర్యంలో నాలుగు బృందాలు, సిసియస్ నల్గొండ రెండు బృందాలు కార్యాచరణలోకి దిగి పూజిత హొటల్ నందు సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక మా రుతి సుజుకి ఫ్రాంక్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసు కొని కిందికి వచ్చి కారులో హైదరా బాదు వైపు వెళ్లినట్లుగా గుర్తిం చారు. ఈ సీసీ కెమెరాల ఆధా రం గా నలుగురు వ్యక్తుల ఫోటోలని గుర్తించి అన్ని క్రైమ్ టీంలకు పంప గా పాత నేరస్థుల ఫోటోలతో సరి పోల్చగా వీరు మద్యేప్రదేశ్ చెందిన థార్ గ్యాంగ్ గా %జజూ% పోలీస్ లు గుర్తించడం, సిసియస్ సీఐ జితేం దర్ రెడ్డి యస్. ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, సత్యనారా యణ లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్ రాష్ట్రా నికి పంపించారు. మధ్యప్రదేశ్ లోని థార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టే షన్ పరిధిలో ఒక ప్రధాన నిందితు ని పట్టుబడి చేసి ఇతని వద్ద నుండి 25 లక్షలు రూపాయలు, ఒక కారు, స్వాధీనం చేసుకొని అక్కడి కోర్టు లో ప్రొడ్యూస్ చేయడం ద్వారా నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ తీసు కువచ్చి విచారించారు. నిందితులు మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ముల్తాని ( 42), లైబ్ ఖాన్, అక్రమ్ ఖాన్,మహబుబ్ ఖాన్ తదితర ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ మేరకు పైన తెల్పిన నిందితులు విలాసాలకు అలవాటు పడి అక్రమ మార్గం లో డబ్బులు సంపాదించా లని దొంగతనాలు చేయడం మొద లుపెట్టి ఇలా స్వంత రాష్ట్రం లో అనేక దొంగతనాల చేసి జైలుకు వెళ్లడం జరిగింది. స్వంత రాష్ట్రం లో దొంగతనాలు చేస్తూ పోలీసులు ప్రతిసారి పట్టుబడి చేసి జైల్ కు పంపుతుండటం తో అక్కడ కాకుం డా వేరే రాష్ట్రాలలో దొంగతనాలు చేస్తే పోలీసులు పట్టుకోలేరని నిర్ణ యించుకున్నారు.ఇట్టి దొంగతనా లలో భాగంగా హైవే రోడ్ల వెంబటి ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఉండే పెద్ద పెద్ద హొటల్స్ దగ్గర ఆగి అక్క డికి వచ్చే ట్రావెల్స్ బస్ లను గమ నిస్తూ బస్ లోని ప్రయాణికులు టి ఫిన్ చేయడానికి బస్ దిగగానే బ స్సులోకి ఎక్కి దొంగతనాలకు పా ల్పడడం పరిపాటిగా చేసుకు న్నారు. ప్రత్యేక బృందాల ద్వారా మధ్యప్రదేశ్ కు వెళ్లి అక్కడి పోలీస్ అధికారుల సహకారంతో పట్టుబడి చేసి 25 లక్షలు రూపాయలు,ఒక కారు,స్వాధీనం చేసుకొని రావడం ద్వారా కోర్టులో లో హాజరు పరిచామని ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. గతంలో నింది తుడు అష్రఫ్ పై పూణే (మహా రాష్ట్ర), ఇండోర్ జిల్లాలోని సిమ్రోల్ పోలీస్ స్టేషన్లో దొంగతనానికి సం బంధించిన నేరాలు, మనవార్ పోలీస్ స్టేషన్లో దాడికి సంబంధిం చిన నేరాలు నమోదయ్యాయి. సుళ్ళూరు పేట,నెల్లూరు జిల్లా ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కేసు లు నమోదు అయ్యాయి.ఇంకా పరారి లో ఉన్న ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుం దన్నారు.నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన సి.సి. యస్ సిఐ జితేందర్ రెడ్డి,నార్కట్ పల్లి సిఐ నాగరాజు,యస్.ఐలు క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, కానిస్టేబుల్ సత్యనారాయణ లను జిల్లా ఎస్పి సందర్భంగా అభినంది%శీ%చి రివార్డ్ ప్రకటించారు.

# ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..ఎన్.టి.ఆర్ నగర్ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషిచెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు రెడ్డిపల్లి సుధాకర్,ఉపాధ్యక్షులు లక్ష్మి, కాలప్ప,ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్,కోశాధికారి బైపునేని మోహన్, శ్రీహర్ష,ప్రశాంత్ కుమార్,కోటేష్ యాదవ్, ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు..

# కార్మిక శ్రేయస్సు సీఐటీయూ లక్ష్యం.

సుగుణ ఫుడ్స్ డ్రైవర్స్%డ% ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 20 :




మెదక్ జిల్లా. శివంపేట మండలం లోని శభాష్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సుగుణ ఫుడ్స్ పరిశ్రమలో గుర్తింపు ఎన్నికల సందర్భంగా గేట్ మీటింగ్ లో యూనియన్ అధ్యక్షులు జె. మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు శ్రేయస్సు సీఐటీయూ లక్ష్యం అన్ని చారిత్రాత్మక వేతన ఒప్పందం చేసి, పర్మినెంట్ చేసిన చరిత్ర సిఐటియుకి ఉందని ఆయన అన్నారు. రేపు జరిగే గుర్తింపు ఎన్నికల్లో భారీ మెజారిటీతో కార్మిక వర్గం గెలిపించాలని , కార్మిక వర్గాన్ని కోరారు. రాబోయే కాలంలో మెరుగైన వేతన ఒప్పందంతోపాటు, కార్మిక శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు.మెదక్ జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికులచేత పరిశ్రమ యజమాన్యాలు 10 నుంచి 12 గంటలు పని చేయిస్తున్నారని .వలస కార్మికులకు వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయకుండా శ్రమ దోపిడీ పరిశ్రమ యజమాన్యాలు చేస్తున్నాయి.సీఐటీయూ పోరాటాలు చేసిన చోట కనీస వేతనాలు పరిశ్రమల యజమాన్యాలు అమలు చేస్తున్నాయని అలాగే రాబోయే కాలంలో పరిశ్రమలలో కనీస వేతనాలు అమలు చేయని చోట అమలు చేసే విధంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమలలో లేబర్ అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. వెంటనే కనీస వేతనాలు అమలు చేయని పరిశ్రమలపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాలుగా 71 షెడ్యూల్ పరిశ్రమలలో కనీస వేతనాలజీవోలను సవరించలేదన్నారు.గతంలో కనీస వేతనాల సలహా మండలి సభ్యులు గా ఉన్నప్పుడు అనేక సార్లు కనీస వేతనాలు సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్ళాను అన్ని ఆయన అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ ల గా చేసి కార్మికుల హక్కులను హరిస్తుందని ఆయన అన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కార్మికుల పట్ల మొండివైఖరిని చూపుతోందన్నారు. రాబోయే కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గంతో పాటు, కేంద్ర కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఒకరే లేబర్ అధికారి ఉండడంతో పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని వెంటనే మెదక్ సిద్దిపేట జిల్లాలకు జిల్లా లేబర్ అధికారిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, పరిశ్రమ ప్రధాన కార్యదర్శి యాదగిరి,మల్లగౌడ్, భాస్కర్, కుమార్, శేఖర్, నాగరాజు, ఇంద్రేష్ రవీందర్ , రాజశేఖర్ ఇండస్ మెడికేర్ పరిశ్రమ నాయకులు తిరుపతి సుగుణ హేచరీ జనరల్ సెక్రెటరీ సాయిలు,రాజు,షబ్బీర్, దితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.కరుణాకర్.



పత్రిక ప్రకటన కామారెడ్డి – 20-2-2025త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాలికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో త్రాగునీరు, పారిశుధ్యం, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే వేసవి కాలంలో పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతీరోజూ నిరంతర నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన పక్షంలో బోర్ వెల్స్ మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ ప్రతీ రోజూ నిర్వహించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ లో సెగ్రిగేషన్ షెడ్ లో విడివిడిగా సెగ్రిగేట్ చేయాలని తెలిపారు. 12 వార్డ్ లలోని చెత్తను 7 వాహనాల ద్వారా చెత్త సేకరణ చేపడుతున్నామని మున్సిపల్ సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. పారిశుధ్య సిబ్బంది వేతనాలు సక్రమంగా చెల్లించాలని, ఈ.పి.ఎఫ్., ఈఎస్ఐ చెల్లించాలని తెలిపారు. అనంతరం మిషన్ భగీరథ, అమృత్ పథకం క్రింద చేపడుతున్న పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. లీకేజీలను సత్వరమే మూసివేయాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించి సంరక్షించాలని తెలిపారు. అనంతరం డి.ఆర్.సి.సి. కేంద్రం, సెగ్రిగేశన్ షేడ్ లను కలెక్టర్ పరిశీలించారు. కంపోస్టు ఎరువును వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.అనంతరం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ను కలెక్టర్ సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల చదువు, వార్షిక పరీక్షల సన్నద్ధత, భోజనం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఉత్తర్ణత శాతం వివరాలు అడిగారు. ఈ సంవత్సరం కూడా వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా ఉండాలని తెలిపారు. వచ్చే సంవత్సరం ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించాలని సూచించారు. విద్యార్థులతో శానిటేషన్ పోస్టర్ ను , మాథ్స్ , ఫిజికల్ సైన్స్ కు సంబంధించిన వాటిపై విద్యార్థులను అడిగి బోర్డుపై జవాబు రాబట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ రమేష్, తహసీల్దార్ మహేందర్, ఇన్చార్జి ఎంపీడీఓ ప్రకాష్, పలు శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు.

# సింగరేణి ఫారెస్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన నర్సరీ కార్మికులు


ఐక్య పోరాటాల ఫలితంగా కనీస వేతనాలు అమలు ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 20 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీస వేతనాలను జీవో ప్రకారం చెల్లించుటకు, 8.33 బోనస్ అమలు, సీఎం పీఎఫ్ సౌకర్యం, హాస్పటల్ సౌకర్యం మరియు బ్యాంకు జీతాలు అమలు చేయుటకు నిర్ణయించి మార్చి ఒకటో తేదీ నుండి అమలుకు సర్క్యులర్ విడుదలకు కృషిచేసిన సింగరేణి ఫారెస్టరీ అధికారులకు ఏఐటీయూసీ నాయకులు, నర్సరీ కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం నాడు కొత్తగూడెం సింగరేణి నర్సరీలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి నారు.ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణఫర్ లు పాల్గొని మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో కాంట్రాక్ట్ కార్మికులకు సరైన సౌకర్యాలు లేకుండా,కనీస వేతనాలు లేకుండా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఏఐటీయూసీ తో పాటు ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని అనేక పోరాటాలు చేసిన ఫలితంగా,అలాగే 2022లో జేఏసీగా 18 రోజులు సమ్మె చేసి చట్టబద్ధమైన ఒప్పందం చేసుకున్న ఫలితంగా నేడు సింగరేణి యాజమాన్యం నర్సరీ కార్మికులకు మార్చి ఒకటో తేదీ నుండి జీవో ప్రకారం కనీస వేతనాలు చెల్లించుటకు ఇతర సౌకర్యాలు కల్పించుటకు సర్కులర్ ను విడుదల చేశారని తెలిపారు. అందుకు కృషిచేసిన సింగరేణి డైరెక్టర్స్ కు మరియు ప్రత్యేకంగా సింగరేణి ఫారెస్ట్ అధికారులకు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం-ఏఐటీయూసీ తో ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణకుమారి మరియు నర్సరీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపినదేవరకొండఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 20,కొండమల్లేపల్లి.



నేరేడుగోమ్ము మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన కేతావత్ లక్ష్మీ - శంకర్ నాయక్ గార్ల కుమార్తె (కల్పన )వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు దేవరకొండ ముదిగొండ రోడ్డు సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,యువజన కాంగ్రెస్ నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జూడో సంఘంలో జిల్లా వాసులకు చోటు.

# ఉపాధ్యాక్షులుగా సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా మహేందర్

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్




తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం కార్యవర్గంలో జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. కరీంనగర్‌లోని హెూటల్ మైత్రిలో బుదవారం తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఉపాధ్యాక్షులుగా జిల్లా జూడో సంఘం అధ్యక్షులు మాటేటీ సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎన్ పరమేశ్వర్ ప్రకటించారు. గత నాలుగేళ్ళుగా జిల్లాలో జూడో క్రీడను విస్తృత పరచడమే కాకుండా 2023 సంవత్సరంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ వేదికగా జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సౌజన్యంతో అట్టహాసంగా 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ జూడో చాంపియన్‌షిప్ పోటీలను ఘనంగా నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు. ఈ సందర్బంగా సంజీవ్ కుమార్, మహేందర్‌లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జూడో సంఘం బాద్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా వేదికగా మెగా జూడో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ జూడో సంఘం చైర్మన్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, తెలంగాణ జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండ రాజ్ కుమార్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, పెద్దపల్లి జిల్లా డీవైఎస్‌ఓ సురేశ్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం భాద్యులు నందెల్లి మహిపాల్, తుమ్మల రమేశ్ రెడ్డి, నాగిరెడ్డి సిద్దారెడ్డి, మహ్మద్ కరీం, సీహెచ్ సంపత్ రావు, గిన్నె లక్ష్మణ్, బసరవేణి లక్ష్మణ్, పెటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేశ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, గాజుల రాజమల్లు, దూడం రమేశ్, పారుపల్లి వెంకట ఉమాపతి, ముస్తఫా, పారుపల్లి గుణపతి, అంతటి శంకరయ్య, బిట్ర శ్రీనివాస్, పాక మహేశ్, ఖైరగోని రవీందర్ గౌడ్, కుమార్ కిషోర్, ఎండీ యూనిష్ పాష, బాలసాని రాజ్ కుమార్ గౌడ్, దాసరి ప్రసాద్, గెల్లు మధూకర్ యాదవ్, ఆలేటి సంపత్ కుమార్, తదితరులు అభినందించారు.

# విద్యార్థులలోని సృజనాత్మకతకు బాల మేళాలు దోహదం చేస్తాయి.సీఐ.రాజు వర్మ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ను వెలికి తీసేందుకు బాల మేళాలు ఎంతగానో దోహదం చేస్తాయని సీఐ రాజు వర్మ ,ఎంపీడీవో ఈదయ్యలు.పేర్కొన్నారు.మండల పరిధిలోని తేగడ హైస్కూలు నందు జరిగిన కాంప్లెక్స్ ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళా ను రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.బాలల ప్రదర్శనలుపరిశీలించారు.ఆనంతరం మండల విద్యాశాఖాధికారి పివీ.రమణ అధ్యక్షత జరిగిన సమావేశం లో సీఐ రాజు వర్మ మాట్లాడుతూ ఎఫ్.ఎల్.ఎన్ విదానం సక్రమం గా అమలు జరగాలంటే ఉపాధ్యాయులు అందరుఅంకితభావంతోపనిచేయాలన్నారు.విద్యార్థు ప్రదర్శి%శీ%చిన కత్యాలు చాలాబాగున్నాయని పేర్కొన్నారు.ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ గుణాత్మక విద్య అందించేందుకు ప్రభుత్వాలు కోట్లాది రూపాయలువెచ్చిస్తోందని విద్యార్థులు క్రమ శిక్షణ తో చదివి ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని ఆకాక్షించారు. ఎంఈఓ రమణ మాట్లడుతూ విద్యార్థులు లో అంతర్గ శక్తులు వెలికి తీసి ఇటువ వంటి మేళావిజయవంతం చేయుటకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.16 పాఠశాలల నుండి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.విద్యార్థులు తయారు చేసిన కృత్యాలు కేటగిరి వారీగావిభజించి.ప్రథమ,ద్వితీయ,తృతీయబహుమతులు,కన్సోలేషన్.బహుమతిఅందజేశారు.కార్యక్రమంలో ఇన్ చార్జి. హెచ్ఎం.జ్యోతి,గ్రామపెద్దలు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలిపించండి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని వివిధ హైస్కూల్ విద్యాలయాలనుబీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ మండల బీసీ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ ఆవరణలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కరపత్రాలను ఉపాధ్యాయుల సమక్షంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని హైస్కూల్ విద్యాలయాలకు వెళ్లి అక్కడ ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వరంగల్ జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి, మండల అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, సిహెచ్ రంజిత్ ముదిరాజ్, కొడకండ్ల శ్యామ్, అనిల్, ప్రశాంత్, కృష్ణ మోహన్, మేడి రమేష్, ఆరె శిరీష, గోపు రమాదేవి, పద్మ సృజన, కవిత లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాల పిల్లలకు విద్యాసామాగ్రి అందజేత.

ప్రజా గొంతుక న్యూస్/ కాల్వశ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య తన సొంత ఖర్చులతో పిల్లలకు రూ. 3 వేల విలువైన విద్యాసామగ్రిని అందించారు. పాఠశాల పిల్లలకు అవసరమైన పలుకలు, బలపాలు, రాత పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ఊషన్నపల్లి పాఠశాలలో పిల్లల మానసిక, శారీరక వికాసానికి అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయులు కొనుకటి శ్రీవాణి, పిల్లలు, తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుడు.... సిరిపురం యాదయ్య

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పెద్దపులి నాగారం గ్రామంలో నివాళులర్పించారు


ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన సిరిపురం యాదయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆమహనీయునికి ఇవే మా ఘన నివాళులు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నేడు సిరిపురం యాదయ్య 15వ వర్ధంతి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న సంజీవ నేత,పల్నాటి అశోక్ నేత, చెన్న హరినాథ్ నేత, చెన్న సంతు నేత, దాస శ్రీనివాస్ నేత, మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది జోహార్ సిరిపురం యాదయ్య కి జోహార్

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపూడు మండలం వట్టి కోడు గ్రామానికి చెందిన కేసాని సుదర్శన్ రెడ్డి- అరుణ దంపతుల కూతురు కళ్యాణి రెడ్డి- శ్రీకాంత్ రెడ్డి తో హైదరాబాదులోని బీడీ రెడ్డి కన్వెన్షన్ హాల్లో వివాహం జరిగింది ఈ వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాశం వారి గూడెం మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ గోపాల్ రెడ్డి ,మంద పుష్పలత, వెంకటనారాయణ రెడ్డి ,భూపాల్ రెడ్డి, రఘురాం రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో.... సెమినార్ ఏర్పాట్లు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో నిర్వహించనున్న సిపిఐ శతజయంతి ఉత్సవాలనుపురస్కరించుకొని ఫిబ్రవరి 25న తుక్కుగూడ లక్ష్మీ గార్డెన్ లో జిల్లాస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నాము ఏర్పాట్లను పర్యవేక్షించడం కోసం అలాగే

ఆ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని మీకు తెలియజేయడం కోసం ఫిబ్రవరి 22న మధ్యాహ్నం 1:00 గంటలకు తుక్కుగూడ లక్ష్మీ గార్డెన్ లో( ప్రెస్ మీట్) విలేకరుల సమావేశం ఉంటుంది ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు పాల్గొంటారు కావున మీరందరూ పాల్గొనాలని మనవిసమావేశం అనంతరం అందరం కలిసి మధ్యాహ్నం లంచ్ చేద్దాంఇట్లు బి.దత్తు నాయక్సిపిఐ మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్



మధిర మండలం మాటూరు గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన పుట్ట మరియదాసు ఏసమ్మల ఏకైక కుమార్తె చిరంజీవి శైలు నాగరాజు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు ఎఎంసి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు గ్రామ శాఖ అధ్యక్షులు ఇక్కిటిల కృష్ణారావు మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ పుట్టా పుల్లారావు ఉపాధ్యక్షులు పగిడిపల్లి డేవిడ్ కొంగల భాస్కర రావు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

# ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు.రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ .

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియత్రించేందుకు సమర్థవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మంథని ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఖమ్మం పల్లి, జిల్లాల పల్లి లోని ఇసుక తరలించే ఇసుక క్వారీ లను ఆకస్మికంగా సందర్శించారు. క్వారీ సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికరులను ను అడిగి తెలుసుకున్నారు. వాహనాల వే బిల్స్ , లోడ్ పరిమితిని పరిశీలించారు .ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు .ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన , స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర, గోదావరిఖని ఎసిపి రమేష్, మంథని సిఐ రాజు, ముత్తారం ఎస్ ఐ.నరేష్ పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికుల అరెస్ట్ అప్రజాస్వామ్యం

టివిఏసి జెఏసి జాయింట్ సెక్రటరీ బి.చంద్ర బానప్ప

ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిది)



తమ న్యాయ పరమైన సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు గాను గురువారం రోజు ఆర్టిజన్ కార్మికులు విద్యుత్ సౌధకు తరలి వెళ్తున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం ఎంతవరకు సమంజసమని టి విఏసి జెఏసి మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ బి.చంద్రబానప్ప ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సంస్థకు తమ రెక్కల కష్టాన్ని రెగ్యులర్ ఉద్యోగులతో పాటుగా దారపోస్తున్నామని, ప్రభుత్వం తమ కష్టాన్ని గుర్తించి రెగ్యులర్ చేయాలని పలుమార్లు జిల్లాలలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు,సమస్యలపై వినతిపత్రాలు సమర్పించినప్పటికి అటు విద్యుత్ సంస్థ గాని,ఇటు ప్రభుత్వం గాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.ప్రభుత్వం విద్యుత్ సౌధకు వెళ్తున్న వారిని ఆయా పోలీసు స్టేషన్ లకు తరలించారని,పోలీసు స్టేషన్ లలో తమకు ఉదయం నుండి సాయంత్రం వరకు కనీసం మంచినీరు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు నవీన్,పృథ్వి రాజ్,సోమశేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్‌నియోజకవర్గం కంగ్టి మండల్ తడ్కల్ గ్రామంలో

ప్రజా గొంతుక న్యూస్



గురువారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకో వలని కోరారు. 200 మంది ఉపాధి హామీ పనులు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఉన్నారు

# పాపన్నపేట సబ్ డివిజన్ ఏడీఈగా శ్రీనివాస్...

ప్రజా గొంతుక (పాపన్నపేట ఫిబ్రవరి20)



పాపన్నపేట సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడీఈ గా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్ కార్యాలయంలో పనిచేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడకు వచ్చారు.ఇదివరకు ఇక్కడ ఇన్చార్జి ఏడీఈ గా పనిచేసిన మోహన్ బాబు మెదక్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



# వివాహ వేడుక సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్ మండలం రాయన్నపేట పేట గ్రామంలో తూము శివప్రసాద్ రజని దంపతుల ఏకైక కుమార్తె చందన వివాహ మహోత్సవము సందర్భంగా బోనకల్లు లో గల వృద్ధాశ్రమమునందు 300 మందికి అన్నదానము చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో తూము శివప్రసాద్ రజిని మంద నరేంద్ర రావుట్ల సత్యనారాయణ నందమూరి సత్యనారాయణ మైనేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాలనుమోసంచేస్తుంది

ఇరుగు జ్ఞానేశ్.... ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలోని వైసిపి బోనకల్ మండలం మాజీ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బిల్లులను సంక్షేమ పథకాలకు మళ్లించాలని ముఖ్యమంత్రి ఆలోచన మేరకు ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేస్తున్నారు కానీ ప్రభుత్వ ఉద్యోగులు వారిని కష్టసుఖాలు ఆదుకోవాలని వారికంటూ కుటుంబ బాధ్యతలు వారి బాధలు సాధకాలు తెలియకుండానే వారికి ఈ ప్రభుత్వం నష్టం విధంగా ప్రభుత్వం ఆలోచిస్తున్నది దీనిని వైసీపీ నేత వ్యతిరేకిస్తున్నారు మరి ఈ రాష్ట్రంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాజ్యసభ సభ్యులు వారి జీతభత్యాలను వారి డిఏ టి ఏ లు హ్యాపీ సంక్షేమ పథకాలకు మళ్లింపవచ్చు గాని మీరు జీతాలు మటుకు ఆగకుండా తీసుకోవచ్చు కష్టపడి పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు జీతాలకు బిల్లులని పెట్టి వారికి నిరాశ కలిగిస్తున్నారని ఇలా చేస్తే ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం రోడ్లు ఎక్కవలసి వస్తుందని వైసీపీ నేతలు ఇలాంటి వాటిపై ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కోరుకుంటున్నాం

# డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి. నార్కోటిక్ కంట్రోల్ సబ్ ఇన్స్పెక్టర్ జి.రమేష్.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్తు అంధకారం అవుతుందని కరీంనగర్ రీజినల్ నార్కోటిక్ కంట్రోల్ సబ్ ఇన్స్పెక్టర్ జి రమేష్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ సినిమాలు, స్నేహితుల ప్రభావంతో విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నపుడే ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. స్మార్ట్ఫోన్, సోషల్ మీడియాతో కాలక్షేపం చేస్తు విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సరైన అవగాహన లేకపోవడంతో మోసపోతున్నట్లు తెలిపారు. మంచి పుస్తకాలను చదువుకుంటూ విజ్ఞానాన్నిపెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలపై కలిగే దుష్ప్రరిణామాలపై ముద్రించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా విజిలెన్స్ వింగ్ డి ఈ,ఆనంద్, బాబుకు నూతన డైరీని అందజేసిన..

ఐ ఎన్ టి యు సి (324) యూనియన్,నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

తెలంగాణరాష్ట్ర,ఎలక్ట్రిసిటీఎంప్లాయిస్,యూనియన్,అనుబంధసంఘమైనఇండియన్,నేషనల్ ట్రేడ్,యూనియన్,కాంగ్రెస్(324)సంఘంతరపునాయకులుజిల్లావిజిలెన్స్,వింగ్,డిఈ,ఆనంద్,బాబుకు(2025)నూతనసంవత్సరడైరీనీసంఘం నాయకులచేతులమీదుగా,అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ బాబుడిఈడిపీఈమాట్లాడుతూ,సంస్థకోసంకష్టపడిపనిచేయాలని,యూనియన్ సభ్యులందరికి సూచించడం జరిగింది. సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కకార్మికుడుకృషిచేసి మంచిపేరుతెచ్చుకోవాలని హితవు పలికారు. ఈ, కార్యక్రమంలోజావెద్, (327) యూనియన్ నాయకులు ప్రసాద్, భాస్కర్,డివిజన్అధ్యక్షులు వెంకట్రాముడు గద్వాలడివిజన్,సెక్రెటరీ అశోక్,రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.



# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి ..మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు.గురువారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే మండలంలోని ఇటిక్యాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 153 మందికి కంటి పరీక్షలు చేయగా 36మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుముల గ్రామాల్లో విస్తరించాలన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 2036 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం శ్రీని ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మ్యాకల రమేష్,కొమ్ముల ఆది రెడ్డి,బత్తిని భూమయ్య,కాటిపల్లి రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు బొడుగం అంజిరెడ్డి,కనపర్తి శ్రీనివాస్, మండలజు శ్రీనివాస్,బెక్కెం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,వైద్యులు ప్రభాకర్,ల్యాబ్ టెక్నీషియన్ లు అందే రంజిత్,కటకం లవకుమార్,రాజేందర్,పంచాయతీ కార్యదర్శి రాజేష్,విడిసి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి,నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి,కొల్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్యం చేయటంలో కవుల పాత్ర కీలకం: వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 20 (ప్రజాగొంతుక):**



సమాజ చైతన్యానికి కవులు, కళాకారుల పాత్ర కీలకమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు శేరిలింగంపల్లి రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం,కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయడానికి కవులు, కళాకారుల రచనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు ,కళాకారుల పాత్ర గొప్పదని అన్నారు. ఒక అక్షరం లక్ష మెదళ్ల కదలికని ప్రజాకవి కాళోజీ మాటలు అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. కదిలేది ,కదిలించేది కవిత్వమని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న కవులు ,కళాకారులకు తమ వంతు సహాయ ,సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల భాగంగా కవిశ్రీ సత్తిబాబు రచించిన ప్రయాణం బాల్యం నుంచి ..అనే కవితా సంపుటిని జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం ఉపాధ్యక్షుడు జేవీ కుమార్ చేపూరి తొలిపలుకులతో సభ ప్రారంభం కాగా ప్రముఖ కవి,రచయిత వసీరా కవితా సంపుటిని సమీక్షించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు సమన్వయంతో ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా నిర్వాహణలో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో శేరిలింగంపల్లి కవులు పావనేశ్వరి,నిమ్మగడ్డ సుమ చంద్ర, కొలచనవిజయభారతి సిహెచ్ ఉషారాణి , రావినూతల జగదీశ్వరి,డాక్టర్ రమ్య స్వరూప్ , ముడుంబై మంజుల రాణి, మల్కని విజయలక్ష్మి,, చంద్ర ప్రకాష్ గుప్తా , విశ్వనాథ రెడ్డి , గూండ్ల నారాయణ మాచవోలు శ్రీధర్ రావు, భమిడిపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు ఎం వి చంద్రశేఖర రావు, కవిశ్రీ సత్తిబాబు లు హజరయ్యారు.. శేరిలింగంపల్లి రచయితల సంఘం కోశాధికారి భీమా శ్రీనివాస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో. స్థానిక కాంగ్రెస్ నాయకులు యం.రఘునందన్ రెడ్డి, ఉరిటి వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా విటలాని సీతల్..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్,



మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు విటలాని సీతల్ ఉత్తమ ప్రతిభకు ప్రశంసలు అందుకున్నారు. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నిష్టా జాతీయ స్థాయి రిసోర్స్ పర్సన్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె విద్యలో సాంకేతికత, ఇంటరాక్టివ్-ఉపకారణాల ఉపయోగం, సైబర్ నేరాలు వలలో పడకుండా విద్యార్థులను రక్షించడం, అగ్యూమెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ, ఎస్ఆర్జైజింగ్ టెక్స్ బుక్స్, విద్యార్థులలో 21వ శతాబ్ద నైపుణ్యాలను సాధించడం, సాంకేతిక మూల్యాంకన సాధనాలను రూపొందించడం, కాపీ రైట్ చట్టాలు మరియు సోషల్ మీడియా వాడకం మొదలగు అంశాలపై శిక్షణ అందుకున్నారు.శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచడంతో ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ( సీఐఈటీ ) కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆ సంస్థ జాయింట్ డైరెక్టర్ అమరేంద్ర బెహరా విటలాని సీతలు ప్రశంసా పత్రము అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ ఏంజెల్, డాక్టర్ రాజ్వల్, ప్రొఫెసర్ ఇందు కుమార్,వివిధ రాష్ట్రాలకు చెందిన రిసోర్స్ పర్సన్లు ప్రొఫెసర్లు పాల్గొన్నారు. విటలాని సీతల్ను పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాగిణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు అభినందించారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
శుక్రవారం 21 ఫిబ్రవరి2025

# పెద్దపులి నాగారం పులిబిడ్డ.... సిరిపురం యాదయ్య

సమాధి వద్దనివాళులర్పించిన మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సిరిపురం యాదయ్య ఆత్మ బలిదానం చేసుకొని నేటికి 15 ఏళ్లు అయ్యింది 2010లో నేటి రోజున రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులినాగారం గ్రామానికి చెందిన సిరిపురం యాదయ్య 19 ఏళ్ల వయసులో ఓ హాస్టల్ లో పని చేసుకుంటూ చదువుకునే రోజులలో తెలంగాణ కోసం ఆమురడయ్యాడు తెలంగాణ కోసం ఆత్మ బలిదానం చేసినటువంటి సిరిపురం యాదయ్యకి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పెద్దపులి నాగారం గ్రామంలో సమాధి వద్దకు వచ్చి నివాళు లర్పించి జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ... జోహార్ యాదయ్య ఈ యొక్క కార్యక్రమంలో... పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ వార్డు మెంబర్లు పద్మశాలి సంఘం నాయకులు గ్రామంలో ఉన్నటువంటి యువకులు నాయకులు శ్రద్ధాంజలి తెలియజేశారు జై తెలంగాణ జై జై తెలంగాణ

# విద్యార్థులకు అవగాహన కల్పించిన.. ఎస్ఐ దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల మండలం పోత్కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని. మార్చి నెలలో జరిగే 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకోరావలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో, పాటు పట్టుదలతో లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలని పేర్కొన్నారు,వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి భయానికి లోనవ్వకుండా పరీక్షలు రాయాలన్నారు, జిల్లాలోనే ఓదెల మండలం విద్యార్థులు 100% ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ధైర్యంగా ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఏ పోటీ పరీక్షల కైనా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని అన్నారు, ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి లో శాశ్వత సూపరిండెంట్ ను నియమించాలి

పల్లె మధుకృష్ణ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్






చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రిలో శాశ్వత సూపరిండెంట్ నియమించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని, వంద పడకల హాస్పిటల్ ను త్వరితగతిన పూర్తి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డాక్టర్ పోస్టింగులు చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటేషన్ల పేరుతో చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీరని నష్టం, పూర్తిస్థాయిలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని అన్నారు.స్కానింగ్ సెంటర్ అందుబాటులో ఉన్న రేడియాలజిస్ట్ లేకపోవడం నిరుపయోగంగా పరికరాలు,డయోగ్నొస్టిక్ సెంటర్లో కంప్యూటర్ ఆపరేటర్ నియమించాలి.ఎమర్జెన్సీ కేసుల విషయంలో బేసిక్ వైద్యం అందించడంలో లోపంగా ఉన్నది.ఆసుపత్రికి అంబులెన్స్ అందుబాటులో ఉన్న డ్రైవర్ పోస్టింగ్ లేకపోవడంతో నిరుపయోగంగా అంబులెన్స్. అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచడంలో లోపంగా ఉంది. నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఏరియా హాస్పిటల్ ను త్వరితగతిన నిర్మించాలి.రిజిస్టర్లో 15 మంది నర్సులు ఉన్న డిప్టేషన్ ల పేరుతో ఆసుపత్రికి సిబ్బంది లోపం.ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఆసుపత్రి సమస్యలపై దీక్షలు నిర్వహిస్తామని అన్నారు

# బాసావ్ గుట్ట ఉరుసులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



మహేశ్వరం నియోజకవర్గం లోని జలపల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ బాసావ్ గుట్ట 759వ ఉరుసు కార్యక్రమంలో పాల్గొని బాబా షర్బుద్దీన్ కు పూలు మరియు చెద్దరు సమర్పించారు.ముస్లిం మత పెద్దలు బాబా షర్ఫుద్దీన్ దర్గా సన్నిధిలో బిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి బి పట్ల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...... అందరికీ బసవ గుట్ట ఉరుసు శుభాకాంక్షలు తెలియజేశారు కులమతాలకు అతీతంగా అందరూ కూడా బాబాను దర్శిస్తారని కోరిన కోరికలు నెరవేరుస్తారని ప్రజలకు అపారమైన నమ్మకం అని అదేవిధంగా అక్కడ గుట్టపై నివసిస్తున్న ప్రాంత ప్రజలని పరిసర ప్రాంతాలను పరిశీలించారు ప్రజలకు ఎలాంటి అవస్థలు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని గుట్ట ప్రాంతంలో ప్రజలకు కావలసిన సదుపాయాలను అడిగిమరీ తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన మాజీ కౌన్సిలర్లు, నాయకులు ముస్లిం మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి పాధాన్యత ఓటు వేయాలి అందరిలో కెల్లా మెరుగైన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండే నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ రూపొందించి ఉద్యోగాల భర్తీ చేపట్టిందని విద్యావంతులైన పట్టభద్రులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల్లో మనం ఆశించిన ఫలితాన్ని పొందలేక కొంత నిరాశ చెందాం తర్వాత మీ అందరి సూచనలతో సహకారంతో రాజకీయాలకు అతీతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందడం జరిగిందన్నారు.పట్టభద్రులు అంటే మేధావులు ఉద్యోగులు ఉపాధ్యాయులు నిరుద్యోగ యువత మేధావులు ప్రాతినిధ్యం వహించే ఎన్నిక పట్టభద్రుల ఎన్నికలన్నారు.సాధారణ ఎన్నికలు అంటే ఆర్థిక భారంతో ముడిపడి ఉంటుంది కానీ మనం ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 42 నియోజకవర్గాల్లో మనం ఓట్లు సంపాదించి మొదటి ప్రాధాన్యత క్రమంలో గెలుపొందడం జరిగిందని గుర్తు చేశారు.నేను 1981వ సంవత్సరంలో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టాను ఆనాటి నుండి ఈనాటి వరకు నాలుగు దశాబ్దాల కాలం నుండి ప్రజా సేవలో ఉంటున్నానని తాను ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలో ఉంటాను అన్నారు.శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన ఫలితం రాకపోవడంతో ఇప్పుడున్న శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేయడం కొంతవరకు వయస్సు, ఆర్థికమైన సమస్యల వలన పోటీ చేయడానికి ధైర్యం చాలా లేదని భావోద్వేగానికి గురయ్యారు. ఉన్న అభ్యర్థుల్లో అందరికంటే మెరుగైన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సూచించారు.మెరుగైన,నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉండేవారని గతంలో విద్య కోసం గుంటూరు, నెల్లూరు వైపు వెళ్లే వారిమి బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కూడా గుంటూరు వెళ్లి చదివారని తెలిపారు.అలాంటి సమయంలో తెలంగాణ ప్రాంత ప్రజలకు నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందించాడని అన్నారు.మన ప్రత్యర్థి పార్టీ బిజెపి పార్టీ ఆ పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు మతతత్వ విధానాలు, ఆయన ఓ వ్యాపారవేత్త ,ఒక రియల్ ఎస్టేట్ ఆయన ఓ విద్యావంతుడు కాదు విద్యావంతులను తీర్చిదిద్దలేదని విమర్శించారు.మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి తన గెలుపు కోసం శాయశక్తుల పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మాజీ సర్పంచులు ఎద్దండి భూమ రెడ్డి,తంగేళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,తలారి రాజేష్,ఎద్దండి దివాకర్,బాపురపు నరసయ్య,హరీష్ రావు, గంగారెడ్డి,రాజీవ్,శివ,సంతోష్,సాగర్, జలపతి రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు స్వామి రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

# దురాజ్ పల్లి లింగమంతుల జాతరలో

డ్రగ్స్ వినియోగంపై అవగాహన ప్రజా గొంతుక న్యూస్,(ఫిబ్రవరి 20) సూర్యాపేట:




డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమని సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతరలో జాతర ప్రారంభం నుంచి ముగిసే వరకు ఐదు రోజుల పాటు అవగాహన కల్పించి మాట్లాడారు. ధూమపానం, మద్యపానం, డ్రగ్స్, ప్రమాదకరమని వాటి నిర్మూలించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ వాడకం వలన ఇటీవలి కాలంలో ఎంతో మంది అనారోగ్యానికి గురై ఎంతోమంది మరణిస్తున్నారని చెప్పారు. వీటి వలన యువత పెడదారిన పడుతున్నారని వారిలో మార్పు రావడానికి తన వంతుగా కృషి చేస్తున్నానని తెలిపారు.

# రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా ఎన్ఎస్వీ క్యాంపు విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ కోసం మెగా ఎన్ఎస్వీ (నాన్ స్కాల్పల్ వాసెక్టమీ) శాస్త్రచికిత్స శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశికాంత్ రెడ్డి, ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది.ఈ ప్రత్యేక శిబిరంలో డాక్టర్ యాఖుబ్ పాషా మోటిమోడ్ విధానంలో కోత-కుట్టులేని శస్త్రచికిత్సలు నిర్వహించారు. మొత్తం 41 మంది పురుషులకు ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స చేయడం జరిగింది. క్యాంప్ నిర్వహణను కోఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్ పర్యవేక్షించగా, శిబిరం విజయవంతంగా పూర్తి అయ్యింది.ఈ శిబిరం ద్వారా పురుషుల కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించేందుకు వైద్య బృందం ప్రత్యేకంగా శ్రద్ధ వహించారు.



# మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ధార్ గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్ట్.

**(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్గొండ జిల్లా: ఫిబ్రవరి: 20**




మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ధార్ గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్ట్.అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ధార్ గ్యాంగ్ చెందిన ప్రధాన నిందితున్ని అరెస్టు చేసి 100% రికవరీ చేసిన నల్గొండ జిల్లా పోలీస్ ప్రదాన నిందితుడు అరెస్టు, మరో ముగ్గురు పరారీ. ప్రధాన నిందితుడు మహమ్మద్ అష్రఫ్ ఖాన్ పై దేశవ్యాప్తంగా పలు దొంగతనాల కేసులు.నిందితుడు అష్రఫ్ వద్ద నుండి 25 లక్షల నగదు మరియు కారు నంబర్ ఎం పి-09-డి యు-9680 స్వాధీనం. (మొత్తం విలువ రూ. 35,00000/-) నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయివేట్ ట్రావెల్ బస్ లో నుంచి 25 లక్షల రూపాయలు దొంగలించి పారిపోయిన ధార్ గ్యాంగ్ చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అరెస్టు చేయడం జరిగింది.తేదీ 09-02-2025 నాడు చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని మౌరీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డి కు సంబంధించి వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన 25 లక్షల రూపాయలను హైదరాబాద్ తీసుకెళ్తున్నాడు. ఇట్టి బస్ నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పూజిత హోటల్ వద్ద ఉదయం 9 గంటలకి అల్పాహారాం కొరకు ఆపగా, కిందికి దిగి మూత్ర విసర్జన చేసి వచ్చేవరకు తన బ్యాగులో ఉన్న 25 లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ నార్కట్ పల్లి ఆధ్వర్యంలో నాలుగు బృందాలు సిసియస్ నల్గొండ రెండు బృందాలను ఏర్పాటు చేసి పూజిత హోటల్ నందు సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక మారుతి సుజుకి ఫ్రాంక్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసుకొని కిందికి వచ్చి కారులో హైదరాబాదు వైపు వెళ్తున్నట్టుగా గుర్తించడం జరిగింది.ఈ సీసీ కెమెరాలు ఆధారంగా నలుగురు వ్యక్తుల ఫోటోలని గుర్తించి అన్ని క్రైమ్ టీంలకు పంపగా పాత నేరస్థుల ఫోటోలతో సరి పోల్చగా వీరు మద్యేప్రదేశ్ చెందిన ధార్ గ్యాంగ్ గా సిసిఎస్ పోలీస్ లు గుర్తించి, సిసియస్ సీఐ జితేందర్ రెడ్డి యస్. ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి,సత్యనారాయణ లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్ లోని ధార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ప్రధాన నిందితుని పట్టుబడి చేసి ఇతని వద్ద నుండి 25 లక్షలు రూపాయలు, ఒక కారు, స్వాధీనం చేసుకొని అక్కడి కోర్టులో ప్రొడ్యూస్ చేసి ఈరోజు నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా..నిందితుల వివరాలు..1.మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ముల్తాని షేక్ తండ్రి హాజీ రోషన్ ఖాన్, వయస్సు 42 సంవత్సరాలు, కులం ముస్లిం, వృతి వ్యవసాయం/కూలీ, నివాసం రాళ్లమండల్ %ఎ/శీ% కేద్వా జాగీర్, మన్వర్ తాలూకా, బార్ డిస్ట్రిక్ట్, మధ్యప్రదేశ్ రాష్ట్రం.2 లైబ్ ఖాన్ తండ్రి సిరాజ్ (పరారీలో)3.అక్రమ్ ఖాన్ తండ్రి జుమ్మ (పరారీలో)4.మహబుబ్ ఖాన్ తండ్రి శంశేరు (పరారీలో)పైన తెల్పిన నిందితులు విలాసాలకు అలవాటు పడి అక్రమ మార్గం లో డబ్బులు సంపాదించాలని దొంగతనాలు చేయడం మొదలుపెట్టి ఇలా స్వంత రాష్ట్రం లో అనేక దొంగతనాల చేసి జైలుకు వెళ్లడం జరిగింది. స్వంత రాష్ట్రంలో దొంగతనాలు చేస్తూ పోలీసులు ప్రతిసారి పట్టుబడి చేసి జైల్ కు పంపుతుండటం తో అక్కడ కాకుండా వేరే రాష్ట్రాలలో దొంగతనాలు చేస్తే పోలీసులు పట్టుకోలేరు అని నిర్ణయించుకున్నారు.ఇట్టి దొంగతనాలలో భాగంగా హైవే రోడ్ల వెంబటి ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఉండే పెద్ద పెద్ద హోటల్స్ దగ్గర ఆగి అక్కడికి వచ్చే ట్రావెల్స్ బస్ లను గమనిస్తూ బస్ లోని ప్రయాణికులు టిఫిన్ చేయడానికి బస్ దిగగానే బస్సులోకి వెక్కి తనికి చేసి దొంగతనలు చేస్తారు. తేదీ 09.02.2025 రోజున నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో హైవే పక్కన ఉన్న పూజిత హోటల్ వద్దకు ఉదయం 9.00 గంటల సమయం లో ప్రైవేట్ ట్రావెల్ బస్ రాగ అట్టి బస్ లోని ప్రయాణికులు తమ లగేజ్ ను బస్ లోనే ఉంచి టిఫిన్ కోసం బస్ దిగడం గమనించి. బస్ లో ఉన్న బ్యాగ్ లను తనిఖీ చేయగా అందులో డబ్బులు ఉండడం గమనించి వెంటనే అట్టి బ్యాగ్ లోని డబ్బును వీరి బ్యాగ్ లో వేసుకొని దిగి కారులో హైద్రాబాద్ మీదిగా మధ్య ప్రదేశ్ లో వారి స్వగ్రామానికి వెళ్ళగా ప్రత్యేక బృందాల ద్వారా అక్కడికి వెళ్లి అక్కడి పోలీస్ అధికారుల సహకారంతో పట్టుబడి చేసి 25 లక్షలు రూపాయలు,ఒక కారు,స్వాధీనం చేసుకొని నేడు వారిని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరచడం జరిగింది.గతంలో నిందితుడు అష్రఫ్ పై పూణే (మహారాష్ట్ర) మరియు ఇండోర్ జిల్లాలోని సిమ్రోల్ పోలీస్ స్టేషన్లో దొంగతనానికి సంబంధించిన నేరాలు మరియు మనవార్ పోలీస్ స్టేషన్లో దాడికి సంబంధించిన నేరాలు నమోదయ్యాయి. సుళ్ళూరు పేట,నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కేసులు నమోదు అయ్యాయి.ఇంకా పరారి లో ఉన్న ముగ్గరు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుంది.లఇట్టి కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి గారి పర్యవేక్షణలో ఛేదించిన సి.సి.యస్ సిఐ జితేందర్ రెడ్డి,నార్కట్ పల్లి సిఐ నాగరాజు,యస్.ఐలు క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి %జజూ% హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, కానిస్టేబుల్ సత్యనారాయణ గార్లను జిల్లా ఎస్పి గారు అభినందించి రివార్డ్ ప్రకటించారు.



## సేవాలాల్ జయంతీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :హైదరాబాద్: ఫిబ్రవరి :20

బంజారాల ఆరాధ్య దైవం సద్గూరు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకల్లో భాగంగా రవీంద్రభారతి ఘంటసాల ప్రాంగణంలో "మహా భోగ్ బండార్" పూజ 300 మంది బంజార సంత్ సాధువులచే బంజార హిందూ పద్ధతిలో, మాత జగదాంబ ,సంత్ సేవాలాల్ , హతిరం బావాజీ, తపస్వి రాం రావు మహారాజ్ లకు హొమం నిర్వహించి నైవేద్యం సమర్పించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు శ్రీ గంగాపురం కిషన్ రెడ్డిశ్రీమతి డీకే అరుణ గశ్రీ ఈటెల రాజేందర్శ్రీ పి మురళీధర్ రావు శ్రీ రాంచందర్ రావు భాగ్యనగర్ సేవాలాల్ ఉత్సవ సమితి చైర్మన్ డాక్టర్ కళ్యాణ్ నాయక్ ఉత్సవాలు సమితి కన్వీనర్ ప్రేమ్ నాయక్, కో రవి నాయక్, బానోత్ జ్యోతి నాయక్ , రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువ నాయకునికి పెళ్లిరోజు శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ వరంగల్ రిపోర్టర్ గ్యాదే నవీన్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



మూడుముళ్ల బంధంతో ఒకటైన మీరు మూడు కాళ్లలపాటు సుఖసంతోషాలతో ఎటువంటి ఇబ్బందులు మీ జీవితంలో ప్రవేశించకుండా సంతోషంగా మీరు ఇరువురు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని వేడుకుంటు,అనురాగమనే వలయంలో ఆది దంపతుల ఆత్మీయత అనే గూటిలో చిలక గోరింకలై మీ దాంపత్య జీవితం ఆనంద బృందావనం కావాలని,సంసారం అంటే కలిసి ఉండటమే కాదు కష్టాలే వచ్చినా కన్నీళ్లే వచ్చిన ఒకరిని ఒకరు అర్థం చేసుకుని చివరి వరకు తోడు వీడకుండా ఉండడం.మీరు ఎప్పుడు సుఖ సంతోషాలతో కలిసి ఉండాలని మనసారా కోరుకుంటూ,నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో చిలక గోరింకల్లా ఒకరి మనసును ఒకరు అర్థం చేసుకుని సంతోషంగా కలకాలం కలిసిమెలిసి జీవించాలని మనసారా కోరుకుంటూ మీ దంపతులకు హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు.

## ఏజెన్సీలో1/70 చట్టాన్ని పరిరక్షించాలి

**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:**



భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ, ఆదివాసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి.. ఆదివాసి సంఘం నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో భద్రాచలం తో పాటుగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో కొందరు గిరిజనేతరులు 1/ 70 చట్టానికి విరుద్ధంగా బహుళ అంతస్తు నిర్మాణాలను చేపడుతున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏ ఎస్ పి భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సోందే మల్లు దొర ఐటీడీఏ పిఓని కోరారు. ఈ విషయంపై స్థానిక మండల స్థాయి అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించిన వారు స్పందించట్లేదని పిఓ కి తెలిపారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక మాఫియాను అరికట్టి, ఇసుక లారీల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆదివాసి సంఘం నాయకులు పిఓ ని కోరారు. ఈ కార్యక్రమంలో కోరం మురళి, సవలం కృష్ణ, సున్నం శేఖర్, రాముడు, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నను దర్శించుకున్న 101 శతాధిక వృద్ధురాలు.

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 20) సూర్యాపేట: ఆమె వయసు 101 . అయినా కంటి చూపు తగ్గలే,పంటిబలం తరగలే,

కాళ్ళలో చురుకు దనం చేదరలే. వడి వడిగా, తడబడకుండా, ఉత్సాహంతో అడుగులేస్తూ, ఓ లింగా నామాన్ని జపిస్తూ,తన ఇంటి ఇలవేల్పు అయిన లింగమంతుల స్వామిని దర్శించుకునెందుకు , గుట్టను ఎక్కుతూ వెలుతున్న తీరును చూసి యువతీ యువకులు సైతం విస్మయంచేంది, తమ మొబైల్ ఫోన్ లతో సెల్ఫీలు దిగారు. ఆమే జిల్లా కేంద్రానికి అతిచేరువలో ఉన్న "కేసారం " గ్రామానికి చెందిన "శేషగాని ఆదెమ్మ " తన ఆరాధ్య దైవంను దర్శించుకునేందుకు సూర్యోదయానీకి ముందే తన మనుమడు, ప్రముఖ కవి గాయకుడు, విద్యా వేత్త కొ%శీ%పెల్లి దశరథ తోడురాగ, గుట్ట మెట్లు ఎక్కుతూ అనేక భక్తులను ఆచర్యపరచింది. ఆమె మాట్లాడుతూ "పుట్టి నప్పటి నుంచి క్రమం తప్పకుండా జాతరకు వస్తానని,మా కేసారం గ్రామానికి చెందిన దేవుడు కావడం మా అదృష్టమని,ఈ వయసులో ఇంత ఆరోగ్యంగా ఉండడానికి ఈ దేవుని ఆశిస్సు లే "అని తన విశ్వాసాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ "తన అమ్మమ్మ ఆరోగ్యానికి కారణం క్రమశిక్షణ తో కూడిన జీవన విధానం మరియు ఎల్లవేళలా ఇతరులకు సహాయం చెయ్యాలన్న సహృదయత అని నమ్ముతున్న అన్నారు.తనకు ముగ్గరు ఆడ పిల్లలు ఒక కుమారుడున్నప్పటికి , ఒక అనాదను చేరదీసి వివాహం చేసిన స హృదయురాలని , సంఘ సేవలో నాకు స్ఫూర్తి తానేనని అన్నారు. నన్ను కూడా తానే పెంచి పెద్ద చేసింది" అని అన్నారు. గుట్ట పై అనేక మంది భక్తులు ఆమెను పలకరి%శీ%చి,పరశించి పోయారు.



# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో చౌటుప్పల మున్సిపాలిటీలోని 13వ వార్డు రామ్ నగర్ లోని ఉప్పలపల్లి సత్తమ్మ వైఫ్ ఆఫ్ ఉప్పలపల్లి మారయ్య చౌటుప్పల్ కుటుంబానికి మరియు చౌటుప్పల్ మండలంలోని జైకేసారం గ్రామానికి చెందిన తాటి కిష్టయ్య తండ్రి అంజయ్య, ఈ రెండు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 15000 రూపాయల చొప్పున ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజు స్మారక ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ వార్డు మెంబర్ ఎస్ కే జానీబాయ్ పల్చం సత్యం నయీం సాధాగర్ రాజయ్య మరియు జై కేసారం మాజీ సర్పంచ్ అంజిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఢిల్లీ శేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ తొరుపురి సైదులు మాధగోని శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నబండ్ల.కృష్ణమోహన్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.


జోగులాంబగద్వాలజిల్లా,మల్దకల్,లోఆదిశిలాక్షేత్రం శ్రీ స్వయంభులక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్నిగురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ,గద్వాలశాసనసభ్యులుబండ్ల.కృష్ణమోహన్,రెడ్డిసందర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతంపలికి,దేవాలయంలోఅర్చనలునిర్వహించిన,ఆనంతరం స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపులి నాగారం పులిబిడ్డ.... సిరిపురం యాదయ్య

ఎన్ని ప్రభుత్వాలు మారినా తెలంగాణ ప్రజలు మర్చిపోరు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):




20 ఫిబ్రవరి 2010 పెద్దపులి నాగారం గ్రామంలో.... పెద్దపెద్ద మహనీయులు సైతం ఆటపాటలతోటి దద్దరిల్లిన పెద్దపులి నాగారం గడ్డ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సిరిపురం యాదయ్య ఆత్మ బలిదానం చేసుకొని నేటికి 15 ఏళ్లు అయ్యింది 2010లో నేటి రోజున రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులినాగారం గ్రామానికి చెందిన సిరిపురం యాదయ్య 19 ఏళ్ల వయసులో ఓ హాస్టల్ లో పని చేసుకుంటూ చదువుకునే రోజులలో తెలంగాణ కోసం అమరుడయ్యాడు ఆత్మ బలిదానం చేసినటువంటి సిరిపురం యాదయ్యకి ఘన నివాళి తెలియజేస్తూ... జై తెలంగాణ జై జై తెలంగాణ

# యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు సకాలంలో యూరియాను అందించాలి

బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



జగిత్యాల జిల్లాలో రైతులు యూరియా ఎరువుల కొరతతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవికాలంలో మొక్కజొన్న, వరి చెరు పుట్ట దశలో ఉండటం వల్ల అత్యవసరంగా అవసరమైన యూరియా సరఫరాలో జాప్యం ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసవికాలం పంటలకుసరిపోయే యూరియా నిల్వ ఉంచడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారు ప్రభుత్వం అందించాల్సిన యూరియా సరఫరా కాకపోవడంతో, మోసపోయే పరిస్థితి నెలకొంది. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు యూరియా కొనాల్సిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారులు మరియు మార్కెఫెడ్ అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువులు అందించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే, రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఆందోళన ఆందోళనలో చేపడతామని బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి డిమాండ్ చేస్తున్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఆపదలో అండగా నిలుస్తున్న పోతుల రాములు యాదవ్....




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామంలో మరో కుటుంబానికి సామాజికవేత్త పోతుల రాములు యాదవ్ అండగా నిలిచారు.పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన దత్తరపు లక్ష్మి మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం గా శ్రీ పోతుల రాములు యాదవ్ 5000 రూపాయలు అందజేయడం జరిగింది. అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు రుణపడి ఉంటామని ఆ కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా బుడిగ రామచంద్రం , కోక్కల కొండ బాబు, వస్పరి నరసింహులు, దత్తరపు లాజర్, నరసింగ బాలయ్య, నరసింగ ఎల్లేష్ ,నల్ల మహేందర్, గంగి యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# బీరప్ప కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఏడవ తారీకు నుండి పదవ తేదీ వరకు జరిగే బీరప్ప కళ్యాణ మహోత్సవానికి పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు బాలరాజుకు తమ్మడపల్లి గ్రామ నాయకులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మేకల కవితరాజు, బేజాడి సిద్దులు ,మేకల మల్లేశం, మహేష్, రాజు, కురుమ సంఘ పెద్దలు పాల్గొన్నారు .



# ఆడబిడ్డ వివాహానికి కానుక అందజేత...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం ,కొన్నే గ్రామానికి చెందిన పసుల భాస్కర్ బాలమణి దంపతుల కూతురు శృతి రమేష్ వివాహాని కి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ .పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం అందించినందుకు గాను పసుల భాస్కర్ వాళ్ళ కుటుంబ సభ్యులు శివకుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటికాల అభినయ్ ఏంటే శ్రీనివాస్ పారుపల్లి రాములు యాట రాజేందర్ పసుల బిక్షపతి రవి పరశురాములు సాయి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.